

# ఆకాశవాణి

## సంగీత సమీక్ష...

"వరుసపాటి

బుధవారం, 3-1-51

### అధికార్ల నరసింగరావుగారి గానం

ప్రతికీర్తనా పాడవలసినంత వేగముగా, పాడకపోతే రాణించదు, విరసంగా ఉంటుంది కూడాను. పాడవలసినకంటె కొద్దిగా త్వరితముగా పాడినప్పటికీ బాగానే వుంటుంది కాని చౌకం చేస్తే బాగుండదు. బాగా చౌకముగా పాడదగిన దీక్షితార్, క్షేత్రయ్య కల్పనలు అక్షర అక్షరమూ పోషిస్తూ గానం చెయ్యడంలేదు ఆ కీర్తనల విలంబకాల ఇతర కీర్తనలకు పోగను సీయదు. నరసింగరావుగారు కీర్తనలను త్వరితంగా పాడాలి. పాటలో నాదపుష్టి (అరవంలో "కార్వే") ఉండాలి, పాట అవుతున్నంతసేపూ ఏ అక్షరాలు వినబడినా సరే వాటివెంట వచ్చే నాదం బలంగా చెవిని బడాలి అను స్వరగానము ఇందుకు కొంచెం సహాయంగా ఉంటుంది అరియకుడివారి గాత్రంలో ఈ "కార్వే" బాగా విశదమవుతుంది.

### ఆతుల నరసింహారావుగారి పాట

"అల్పసంగీతము" (లైట్ మ్యూజిక్) విజయవాడనుండి వినిపిస్తున్నవారిలో నరసింహారావుగా రగ్రేసరులని చెప్పవచ్చును. బొత్తిగా నేటికాలపు సినిమాసంగీతమువలెకాక వీరిగానంలో ఎప్పటి కప్పుడు నూతనత్వము సహితముగా కనుపించడం చేత వీరిగానం వింటూ చక్కగా కాలక్షేపం చెయ్యవచ్చును.

శనివారం, 6-1-51

### రామవరపు సుబ్బారావుగారి వీణాగానం

ఎంతసేపు వాయించినా విసుగుపుట్టించకుండా చక్కని గమకశైలిలో రాగలక్షణములను సొంపుగా ప్రదర్శించడంలో సుబ్బారావుగారు ఘనులు వీరి వాద్యంలోనున్న విలకడ, విదానం వేరొకరివద్ద కనరాదు, వేళ్ళను అలవాటు చొప్పున ఇటూఅటూ పరుగులెత్తనీయక స్వరశుద్ధములైన ఏర్పాటులు గల సంగతులను వాయించటానికే ప్రయత్నించాలి వీణ విద్యార్థులు. కల్యాణి, కేదార, హిందోళ రాగాలు బాగా వాయించారు నేడు

మంగళవారం, 9- -51

### చాగంటి గంగరాజుగారి వైలినువాద్యం

వీరి వాద్యంలోనుంచి ద్వారంవారి ఒడుపులు, శైలి అప్పుడప్పుడు తొంగిచూచాయి ఒడుపులు మాత్రం పలికితే చాలదు వేసిన సంగతి ప్రతిదీ వారి పంథాలో నడుస్తే వాద్యం విన వేడుకగా ఉంటుంది చారుకేశిరాగం వాయించబూనుట బాగుంది కాని ఇలాటి రాగాలు ప్రతీస్వరము వద్దా మజిలీవేస్తూ పంచమస్వరం, వాయిద్దామా అని అనుమానాస్పదముగా కాలక్షేపం చేస్తే బాగుండదు ధారాళంగా సంగతుల రూపేణా వాయిస్తూ భావము చెడకుండ ప్రసరించినే చారుకేశిలాంటి అసాధారణరాగాలు వాయించిన ఫలితం దక్కుతుంది. స్వరకల్పన కాలయాపన

కోసం ఉపయోగించకూడదు: రాగం ప్రతిఫలించాలి అడుగడుక్కీను ప్రసిద్ధవాగ్గేయకారుల వర్ణములు అనుభవిస్తూ సాధకంచేస్తే స్వరకల్పన పోకడలు బాగా అనుభవవేద్యమవుతాయి.

గురువారం, 11-1 31

## ఎమ్. వి. రమణమూర్తిగారి గానం

నిలయవిద్వాంసుల జంత్రవాద్యధ్వనిలో మునుగుచూ వీరు చక్కని గొంతుకలిగిన రీరముతో శ్రావ్యముగా "అల్పసంగీతము'' వినిపించారు ఆర్కెస్ట్రాతో పాల్గొనే నిలయవిద్వాంసులు వాయించబోయేపాట పదక బాగా తెలుసుకునివుంటే జంత్ర వాద్యము పాటకునికి సహకారముగా ఉంటుంది. ఏ యొకరి యాజమాన్యముక్రిందా లేకుండా తోచినట్లు వారు గాయకునివెంటాడితే గాయకునికి శ్రోతలకూ తలవేదనగా వుంటుంది.

## మల్లాది శ్రీరామమూర్తిగారి పాట

రేడియోలో వేలాదిజనులకు గానం వినిపించేటప్పుడు రాగములో మూర్ఛనాదోషములు రానివ్వకూడదు, నేర్చుకునేరోజుల్లో ఒకవేళ దోషములతో నేర్చుకున్నా. పదిమందిముందు ప్రదర్శించేటప్పుడు ఆరోహణావరోహణములలో తేడాలు చూపించకూడదు. నళినకాంతిరాగ కీర్తనలో "పనిసరిగా" "దదపమపా", "సరిగా మగగా'' అనే ప్రయోగాలు శ్రీరామమూర్తిగారు వాడేరు. మేళకర్తలో కొన్ని స్వరముల వర్జించి కొన్ని భావములు ప్రస్ఫుటము చెయ్యడానికి వక్రగతులలో జన్యరాగా లేర్పడుతాయి మూర్ఛన తప్పితే ఆ రాగము పాడినఫలమే పోయిందన్న మాట.

గురువారం, 11-1-51

## శకుంతలా ఆనందరావుగారి గానం

పాట ఎంతబాగున్నా నిర్దుష్టముగా లేకుంటే రాణించదు. సావేరిరాగములో "పదనిస" కిరణావళిలో "సనిదప'' ప్రయోగములు శాస్త్రవిరుద్ధములు. "పపమగరిస'' అనే అవరోహణమువల్లనే కిరణావళి మేళకర్తయైన కీరవాణినుండి వేరైనది. ఆ అడ్డు తీసివేస్తే కర్తరాగమే పాడినట్లు "కద్దనువారికి" అనే కీర్తనలో అనుపల్లవి, చరణములో రెండవసగము గైరుహాజరు అయిపోయాయి, అంత అన్యాయమా? స్వరకల్పన బాగా అలవాటు లేకపోవుటచేత గాబోలు కంగారుగా లయతప్పి నడిచింది, రాగము, కీర్తన, స్వరకల్పన-ఈ మూడింటిలోనూ శకుంతలమ్మగారు శ్రద్ధచూపించాలి.

★

మోటారుకార్ని ఒకరిమీద ఎక్కించింది ఆవిడ.

"మీరు ఈ ప్రమాదం జరగకుండా ఉండడానికి ఏ విధంగానైనా ప్రయత్నించారా" అని అడిగారు మేజిస్ట్రేటు.

"ఆ చెయ్యకేం, కారు అతనిమీద ఎక్కడానికి ముందు రెండుకళ్లు మూసుకుని కెవ్వన కేకవేశాను."

1950 దశకంలో ఆనందవాణి అనే పత్రికలో " ఆకాశవాణి - సంగీత సమీక్ష " శీర్షికతో ప్రచురించబడ్డ వ్యాస పరంపరలోని కొన్ని వ్యాసాలు ఇక్కడ చూడవచ్చు.

ఇలాటివి, మరియు ఆకాశవాణికి సంబంధించిన ఏ చిన్న భాగం అయినా, అది ఆడియో అవ్వొచ్చు, ఫోటో అవ్వొచ్చు, వ్యాసం అవ్వొచ్చు, మరేదైనా అవ్వొచ్చు, అవి మీ వద్ద వుంటే పంచుకోగలరని ఆశిస్తూ....

కాపీరైటు హక్కుల ఉల్లంఘన ఉద్దేశం లేదనీ, లాభాపేక్ష / ధనార్జన ఉద్దేశమంతకన్నా లేదనీ సవినయంగా తెలియచేసుకుంటూ - ఈ వ్యాసాలు ఇక్కడ, ఇలా రేడియో అభిమానులకు అందుబాటులో ఉంచటానికి అభ్యంతరాలు ఎవరికైనా ఉంటే తప్పక తెలియపర్చండి. క్షమాపణలతో వెంటనే తొలగిస్తాను.

భవదీయుడు

మాగంటి వంశీ మోహన్

http://www.maganti.org/